ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 13.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సింధూర్ మూడు సాయుధ దళాల సమన్వయానికి స్పందించడానికి ఉన్న పూర్తి స్వేచ్ఛకు ఒక ఉత్తమ ఉదాహరణ అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చెప్పారు.
2. దేశం బయోటెక్నాలజీ రంగంలో అపూర్వమైన వృద్ధిని సాధించిందని, ఇది దేశానికి విస్తృత అవకాశాలను కల్పిస్తోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.
3. దేశంలో యువతకు యువశక్తికీ కొదవలేదని, ఆ యువశక్తి సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని రంగాల్లో వారిని భాగస్వామ్యులను చేశారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో ఈరోజు రాత్రి ఏడున్నర గంటలకు నవీ ముంబైలో ముంబై ఇండియన్స్,గుజరాత్ జెయింట్స్ జట్లు తలపడనున్నాయి.

-----------------------------

**UPENDRA DWIVED**

జమ్మూ కాశ్మీర్‌లోని షక్స్‌గామ్ వ్యాలీపై మన దేశ వైఖరిని సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది పునరుద్ఘాటించారు. ఈ లోయకు సంబంధించి 1963లో చైనా పాకిస్థాన్ మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. షక్స్‌గామ్ వ్యాలీపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ జనరల్ ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. షెక్స్ గామ్ లోయలో జరిగే ఎటువంటి

కార్యకలాపాలను కూడా భారత్ ఆమోదించదని ఆయన పేర్కొన్నారు. చైనాతో ఉన్న వాస్తవాధీన రేఖ వెంట పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నప్పటికీ, నిరంతర నిఘా అవసరమని ఆర్మీ చీఫ్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్ గురించి ప్రస్తావిస్తూ, ఇది మూడు సాయుధ దళాల సమన్వయానికి స్పందించడానికి ఉన్న పూర్తి స్వేచ్ఛకు ఒక ఉత్తమ ఉదాహరణ అని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని, శత్రువులు చేసే ఎటువంటి దుస్సాహసాన్నైనా సమర్థవంతంగా ఎదుర్కొంటామని ఆయన చెప్పారు.

**S/B-UPENDRA DWIVED**

మే 10 నుండి పశ్చిమ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ వెంట పరిస్థితి సున్నితంగా ఉన్నప్పటికీ, పూర్తిగా నియంత్రణలో ఉందని జనరల్ ద్వివేది తెలిపారు. గత ఏడాది 31 మంది ఉగ్రవాదులను హతమార్చామని, వారిలో 65 శాతం మంది పాకిస్థాన్‌కు చెందినవారని ఆయన వెల్లడించారు.

**NSD**

--------------------------------

**AMIT SHAH**

మన తదేశం బయోటెక్నాలజీ రంగంలో అపూర్వమైన వృద్ధిని సాధించిందని, ఇది దేశానికి విస్తృత అవకాశాలను కల్పిస్తోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గాంధీనగర్ జిల్లాలోని పెతాపూర్‌లో ఉన్న గుజరాత్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్‌లో **బిఎస్ఎల్-4 బయోకంటైన్‌మెంట్ ఫెసిలిటీ**కి శంకుస్థాపన చేసిన అనంతరం అమిత్ షా ఈ విషయం చెప్పారు.

**S/B-SI-AMIT SHAH**

2014లో భారత్ బయో అర్థ వ్యవస్థ విలువ 10 బిలియన్ డాలర్లు ఉండగా, 2024 సంవత్సరం ముగిసే నాటికి అది 166 బిలియన్ డాలర్లకు పెరిగిందని అమిత్ షా తెలియజేశారు. బయో అంకుర పరిశ్రమలు, బయో ఇంక్యూబెటర్లు పెటెంట్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో గత దశాబ్ద కాలంలో అవకాశాలు కూడా ఎంతగానో మెరుగయ్యాయని అమిత్ షా తెలియజేశారు.

**NSD**

--------------------------------

**Kiren Rijiju**

పార్లమెంటరీ వ్యవహారాలు   మైనారిటీ వ్యవహారాల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు 'వికసిత్ భారత్ G RAM G' చట్టంపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజలు త్వరలోనే గుర్తిస్తారని, ఇది గ్రామీణ భారతదేశంలో ఉపాధి  అభివృద్ధిని ఇది సమూలంగా మారుస్తుందని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలోని ఉపాధి హామీ పథకం (MGNREGA) అవినీతికి నిలయంగా మారిందని, అయితే కొత్త చట్టంలో ఉపాధి కల్పనతో పాటు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి జరిమానాలు వంటి నిబంధనలు కూడా ప్రవేశపెట్టామని తెలిపారు.

**NSD**

--------------------------------

**KISHAN REDDY**

దేశంలో యువతకు యువశక్తికీ కొదవలేదని, ఆ యువశక్తి సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని రంగాల్లో వారిని భాగస్వామ్యులను చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా పెండ్యాల గ్రామంలో జరిగిన స్వామి వివేకానంద ఛాలెంజ్ కప్ టోర్నమెంట్ ను ఈరోజు ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ.. క్రీడలను, యువ క్రీడాకారులను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మనదేశంలో కామన్వెల్త్ క్రీడలు,  ఒలంపిక్స్ ను కూడా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటోందన్నారు.

**DESK**

---------------------------

**PM-LOHRI**

లోహ్రి పండుగ సందర్భంగా ప్రదానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. లోహ్రీ పండుగ ప్రకృతి సంబంధించిన వేడక అని ప్రకృతి పట్ల మన కృతజ్ఞత భావాన్ని వ్యక్తం చేస్తుందని సోషల్ మీడియాలో ఆయన పేర్కొన్నారు. ఈ  ప్రత్యేకమైన పండుగ సమాజంలో సంతోషాన్ని ఆశాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. లోహ్రి పండుగకు

సంబంధించిన ఆగ్నేయ భావం దేశవ్యాప్తంగా సామరస్యానికి కొత్త ఆశలకు దారి తీస్తుందని కూడా ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

--------------------------------

**TELANGANA**

తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో కొత్తగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మంది అభ్యర్థులకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు నియామక పత్రాలు అందజేశారు. హైదరాబాద్ కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటివరకు 9వేల 572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7వేల 267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికమని, రిపోర్టుల్లో ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని అన్నారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రోగుల పట్ల సానుకూలంగా, ప్రేమతో వ్యవహరించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లు డాక్టర్లకు కళ్లు, చెవులుగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**DESK**

--------------------------

**MEDARAM REVIEW**

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు తెలంగాణలో జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మేడారం జాతరపై సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రులు మాట్లాడుతూ, ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు.

సమ్మక్క–సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అధికారులకు పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్ ఆవిష్కరించారు.

**DESK**

--------------------------

**BANDI SANJAY**

**తెలంగాణలోని** హన్మకొండ జిల్లాలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈరోజు స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... కోరమీసాల స్వామిగా ప్రసిద్ధి చెందిన వీరభద్రుడు కోరిన కోర్కెలు తీర్చే దేవుడన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**DESK**

--------------------------

**India's logistics**

మన దేశం లాజిస్టిక్స్ రంగం ఇటీవలి కాలంలో అద్భుతమైన పురోగతిని సాధించింది. దేశ లాజిస్టిక్స్ వ్యయం ఇప్పుడు జీడీపీలో 7.97 శాతానికి తగ్గడం ఒక కీలక మైలురాయి. నిరంతర సంస్కరణలు  సమగ్ర ప్రణాళికల విజయానికి ఈ విజయం నిదర్శనమని, దీని ద్వారా భారతదేశం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు చేరువవుతోందని ప్రభుత్వం తెలిపింది.

**NSD**

--------------------------------

**IRAN- DEATH TOLL**

ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలపై అణిచివేత నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలిస్తున్న తరుణంలో, అమెరికా చేసే ఎటువంటి

చర్యకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడుల కంటే ఇప్పుడు ఇరాన్ సంసిద్ధత చాలా ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. కాగా, ఇరాన్‌లో జరుగుతున్న అణిచివేతలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని భయపడుతున్నారు. ఒక ఇరాన్ భద్రతా అధికారిని ఉటంకిస్తూ, మరణాల సంఖ్య దాదాపు 2,000 వరకు ఉండవచ్చని ఒక వార్తా సంస్థ నివేదించింది.

**NSD**

--------------------------------

**WPL**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఈరోజు రాత్రి ఏడున్నర గంటలకు నవీ ముంబైలో ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ జట్లు తలపడనున్నాయి. ఇదే వేదికపైన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, యూపీ వారియర్స్ జట్టును తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది.

**NSD**

--------------------------------

Army Chief General Upendra Dwivedi has reiterated India's territorial stance on the Shaksgam Valley in Jammu and Kashmir, asserting that the 1963 agreement between China and Pakistan regarding the valley is illegal. General Dwivedi said this while replying to a media query on Chinese Foreign Ministry's Spokesperson comment on Shaksgam Valley. The Army Chief was addressing a press conference in New Delhi today. General Dwivedi said, India also does not approve of any activities in the Valley. The Army Chief said, the situation along the Line of Actual Control (LAC) with China has been stable, but it needs constant vigil.

On Operation Sindoor, General Dwivedi said it was the best example of tri-services synergy with full freedom to act and respond. He said, the Operation remains ongoing and any misadventure by the adversary will be dealt with effectively. General Dwivedi said that since 10th May, the situation along the Western Front and Jammu and Kashmir remains sensitive but firmly under control. He highlighted that 31 terrorists were

eliminated last year, of which 65 per cent were of Pakistan origin.

**[S/B-UPENDRA DWIVED-J&K-26 SECS]**

**<><><>**

Home and Cooperation Minister Amit Shah today said India has witnessed unprecedented growth in the biotechnology sector, creating vast opportunities for the country. Mr Shah was speaking after laying the foundation stone of the BSL-4 Biocontainment Facility at the Gujarat Biotechnology Research Centre in Pethapur, Gandhinagar district.

**[S/B-SI-AMIT SHAH BIO ECONOMY-25 SECS]**

**<><><>**

Union Minister of Parliamentary Affairs and Minority Affairs Kiren Rijiju has criticised opposition parties for allegedly misleading the public on the Viksit Bharat G RAM G Act, saying people will soon realise its benefits, which are expected to transform employment and development in rural India. Addressing a press conference in Lucknow, Uttar Pradesh, Mr Rijiju said, the earlier MGNREGA scheme had become an epitome of corruption, while the new Act includes provisions not only for employment generation but also for ensuring accountability through penalties.

**<><><>**

India’s logistics sector has made remarkable progress in recent years, achieving a significant milestone with logistics costs now reduced to 7.97 per cent of GDP. The Government has said that this achievement reflects the success of sustained reforms and integrated planning, positioning the nation closer to global benchmarks.

**<><><>**

In Women's Premier League Cricket, Mumbai Indians will take on Gujarat Giants in Navi Mumbai at 7:30 this evening.

**SANJIO/RZ** **EP-II**

**13.01.2026**

**IRAN- DEATH TOLL**

Iranian foreign minister Abbas Araghchi has said that Iran is prepared for any action by the US as President Donald Trump weighs his options for intervention. Araghchi said Iran's readiness is much greater than it was when the US conducted military strikes on Iran in June last year. Earlier, US President Donald Trump has been briefed on a wide range of covert and military tools for use in Iran, which include long-range missile strikes

and cyber operations.

Meanwhile, Thousands of people are feared dead after a crackdown on anti-government protests in Iran. Quoting an Iranian security official, a news agency reported that the death toll could be around 2,000 people. The unrest, sparked by dire economic conditions, has been the biggest internal challenge to Iranian authorities for at least three years and comes amid intensifying international pressure after Israeli and U.S. strikes last year. Iranian authorities have accused the U.S. and Israel of fomenting unrest. They alleged that terrorists have hijacked the protests.

A human rights group had previously identified hundreds of people killed and said that thousands had been arrested. Videos of clashes between demonstrators and security forces over the past week have shown violent confrontations with gunfire and burning cars and buildings. Communications restrictions including an internet blackout over recent days have hampered the flow of information. Meanwhile, Iranian prosecutors have filed the first charges against demonstrators detained during the unrest gripping the country, the state media reported today.

<><><> **PARAS/NET/1746 HRS**

**SANJIO EP-I 13.01.2026**

**PM-LOHRI**

Prime Minister Narendra Modi today extended greetings to citizens on the occasion of Lohri. In a social media post, Mr Modi said that Lohri celebrates nature and is about expressing gratitude. The Prime Minister said, this special festival will deepen the spirit of joy and optimism in the society. He wished that the warmth of Lohri continues to inspire renewed hope and harmony across the country. <><><>

**SHIVANG/ARZOO/ 1841 HRS**